## ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డిలకు ఘనంగా వీడ్కోలు




లోపలి పేజీలో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 05 జులై, 2024 | పేజీలు : 8




# నల్లగొండలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/నల్లగొండ :** నీట్ కుంభకోణంపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి,రాష్ట్రాల పరిధిలోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, డివైఎఫ్ఐ, పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూసివేశారు. ప్రైవేట్ పాఠశాలలు ముందస్తుగానే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్‌ల ద్వారా సమాచారం అందించి బంద్ పాటించారు. జిల్లా కేంద్రంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి బంద్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు కృష్ణ,తరుణోజు సాయి తేజలు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని అన్నారు. నీట్ పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ ప్రజా ప్రతినిధుల హస్తం ఉన్నదని అందుకే విచారణ చేయడానికి వెనకడుతుందని అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలో బిహార్,యూపీ, గుజరాత్ లో రూ.34 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని,ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని బీజేపీ మోడీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు.కేంద్ర ప్రభుత్వాన్ని నీట్ నిర్వహణలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు,విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో,కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేయాలని ,విద్యార్థులకు,దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గాదేపాక సూర్యతేజ,బి.వి చారి, పోలె పవన్, కమ్మంపాటి సాయి,తరుణ్, పులుసు నాగార్జున, శరత్, గురువేందర్, శ్రీకాంత్, కళ్యాణ్,పోలె వెంకట్,నవదీప్, కామల్ల సందీప్,రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అసవరాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అడుగులు

**రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**ప్రజాపక్షం/అనంతగిరి:** ప్రజల అవస రాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్త మ్‌కుమార్‌రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్,ఎంపి డివో,పోలీస్టేషన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఈ కార్యాల యాల నిర్మాణ పనులకు ఒక్కొక్క కార్యాల యానికి రూ.కోటి చొప్పున రూ.3 కోట్లు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలన్ని ప్రత్యేక శ్రద్ధ చూపి స్థలా లను పరిశీలన,డిజైన్‌లను,నిర్మాణాలు లోకల్ వ్యక్తుల అభిప్రాయాలకు లోబడి కాకుండా మీ యొక్క పాత్ర ఉండాలని కలె క్టర్‌ను ఆదేశించారు. గత ప్రభుత్వం మండ లాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు, అభీష్టాన మేరకు కార్యాలయాలు ఏర్పాటు చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతగిరి నుండి చనుపల్లి వరకు డబుల్‌రోడ్డు కూడా త్వరలో ఏర్పాటు చేస్తా మన్నారు. కోదాడ నుండి శాంతినగర్ వరకు జాతీయ రహదారి దృష్ట్యా తన పాత్ర ఉందని తెలియచేశారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఉన్నతమైన స్థానంలో ఉంచుతానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు మాట్లాడుతూ మండలంలో బడుగు,బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల, హుజూర్‌నగ ర్‌లో గల గురుకులాలను మళ్లీ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని, పేదప్రజ లకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌ను కోరారు.మండ లంలో వాటర్ సమస్య కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి వాటర్ రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగే శ్వరరావు,ఆర్‌డివో సూర్యానారాయణ, తహసీల్ధార్ రవికుమార్, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిడివో నాగేశ్వర్ రావు,ఎంపిపి చుండూరు వెంకటే శ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేగ కొండయ్య,కొండపల్లి వాసు,మాజీ సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానం పొందాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



ప్రజాపక్షం /నల్లగొండ ః ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసించే విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలలో ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కేంద్రం లోని ఆర్‌పి రోడ్‌లో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి ఎదురుగా ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ హాస్టల్ వంటగదిని, భోజ నాన్ని, టాయిలెట్లు, డైనింగ్ హాల్, విద్యార్థి నుల బ్యారక్‌లు, బాత్రూంలు అన్నింటిని పరిశీ లించారు. ఆయన బ్యారక్ లలో విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ ఎక్కడి నుంచి వచ్చారని, ఏం చదువుతున్నారని, ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరంలో ఎన్ని మార్కులు వచ్చాయని, అదేవిధంగా పిజి చదివే విద్యా ర్థులు అయితే డిగ్రీలో ఏం చదివారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం హాస్టల్ ఆవరణలోనే విద్యార్థినిలతో పాటు కింద కూర్చుని వారితో మాట్లాడారు. హాస్టల్లో చదివే విద్యార్థినులు బాగా చదువుకో వాలని ,ముఖ్యంగా తల్లిదండ్రులు ఎంతో కష్ట పడి పిల్లలను చదివిస్తారని, గ్రామీణ ప్రాంతం నుండి,పేదరికం నుండి వచ్చిన వారే ఎక్కువ ఉంటారని, విద్యార్థులు సైతం అదే రీతిన కష్ట పడి చదివి సమాజంలో ఉన్నత స్థానం పొందా లని అన్నారు. రెండు సంవత్సరాలు కష్టపడి చదివితే జీవితంలో స్థిరపడవచ్చు అని చెప్తూ ఈ సందర్భంగా స్వామి వివేకానంద సూక్తిని విద్యార్థులకు బోధిస్తూ లక్ష్యానికి అడ్డం వచ్చేది,లక్ష్యాన్ని దూరం జరిపేది ఏదైనా విషం తో సమానమని అన్నారు. అందువల్ల చదువుకునే సమయంలో విద్యార్థులు సమ యాన్ని వృధా చేసుకోవడం, సెల్ఫోన్ వంటివి చూడడం చేయవద్దని ,సమయం చాలా విలు వైందని,జీవితంలో మనిషికి ముఖ్యమైనది ఆరోగ్యం, సమయం అని అన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని వసతులను, సౌకర్యాలను వినియోగించుకుని పైకి రావాలని అన్నారు. ప్రత్యేకించి బాలికలు బాగా చదువుకుని ఉద్యో గాలు సాధించినట్లయితే ఆర్థిక స్వాతంత్రంతో పాటు ,అన్ని రకాల సాధికారత పొందవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ తాను సైతం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివానని, ఎన్నో కష్టా లను అధిగమించి టీచర్ గా పని చేస్తూ, జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగానని విద్యార్థులకు తెలి పారు. ఆయన వెంట జిల్లా పరిశ్రమల శాఖ జిఎం, సాంఘిక సంక్షేమ శాఖ ఇంచార్జి డి.డి కోటేశ్వరరావు, హాస్టల్ వార్డెన్లు రమ్య సుధా, సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం



ప్రజా పక్షం /హాలియా: ప్రజావాణి కార్యక్రమంలో వార్డుల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని హాలియా మున్సిపల్ చైర్పర్సన్ సలహోదారు ఎడవెల్లి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి రూపకల్పన చేసిన ప్రజల చెంతనే ప్రజావాణి కార్యక్రమం ప్రతి గురువారం ఆయా వార్డుల్లో నిర్వహించి సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమం రూపొందించారు. దీనిలో భాగంగా గురువారం హాలియా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సలహోదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యల్ని పరిశీలించి వాటిని పరిష్కరించుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని చెప్పారు. హాలియా మున్సిపాలిటీ లోని రెండవ వార్డులో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పరిశీలించారు. గత కొన్నేళ్లుగా ఈ భవనానికి నిధులు లేక నిర్మాణం నిలిచిపోయినట్లు స్థానికులు ఈ కార్యక్రమం ద్వారా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు లో కౌన్సిలర్ నలబోతు వెంకటయ్య, అంగన్వాడి టీచర్ ఎండి ఫర్హానా సుల్తానా, సింగిల్ విండో డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఆవుల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్, కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, అంజాద్ ఖాన్, సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్, ఆర్పి వహీదా, జావిద్ ఖాన్, రాజలింగం, ఖయ్యూం పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాల ఉపాధికి చేయూత



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : రోటరీ గ్లోబల్ ఛాంపియన్స్ హైదరాబాద్ వారి సహకారంతో షిర్డీ సాయి బాబా మందిరం చైర్మన్ త్రిపురమల్ల అంజయ్య పట్టణానికి చెందిన నిరుపేద రజక కుటుంబాలకు చెందిన చెరుకు రామారావు,గుండారపు వెంకటేశ్వర్లకు గ్యాస్ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను చెరుకు గురువారం అందచేసి ఉపాధి చేయూతకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ గ్లోబల్ ఛాంపియన్స్ వారి సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వర రావు, చేపూరి అనంత రాములు,డోర్నాల దయాకర్ పాల్గొన్నారు.

## సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి:ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం ప్రభాకర్, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దుర్గం ప్రభాకర్‌లు అన్నారు. గురువారం మండలంలోని రాయినిగూడెం సువార్త చర్చిలో సిస్టర్ ఆలీస్ మద్దినేని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమెకు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎఆర్ స్టీవెన్సన్ పాల్గొని ప్రత్యేకఆరాధన చేశారు. అనంతరం సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల నుండి వచ్చిన 100 మంది పాస్టర్లకు సఫారి సూట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు పోకలఅశోక్, పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్, బిషప్ జాన్ కాంతారావు, జిఆర్ అబ్రహం, సురేందర్ రావు, డేవిడ్ నాయక్, అనకాలి స్టీవెన్, మిస్సెస్ దెబోరా స్టీవెన్, మిస్సెస్ మరియా దానం, నంగునూరి జాన్సన్, టిక్కా, జాషువా, రామాంజనేయులు, సందీప్, రాజు పాల్గొన్నారు.

## ఖాళీ భూమికి భవనాల క్రమబద్ధీకరణ ఏలా?

**మాజీ కలెక్టర్ వెంకట్రావ్ పెద్ద అవినీతిపరుడు**

**బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు**



ప్రజాపక్షం/సూర్యాపేట(ప్రతినిధి: ఖాళీ స్థలాల్లో భవనాలు నిర్మించనట్లుగా క్రమబద్ధీకణ ఏలా చేశారని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. మాజీ కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ దీనంతటికి సూత్రదారి అని ఆరోపించారు. గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో పని చేసిన సమయంలో ఇతడిపై ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. కుడకుడలోని సర్వే నెంబర్ 126లో 58,59 జీవోలను అడ్డుపెట్టుకోని అనర్హులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దీంట్లో బాధ్యులైన అధికారులపై, ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టించి స్థలాలు పొందిన వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకునేంత వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పోరా టం చేస్తామని చెప్పారు. గురువారం ఆయనకుడకుడ 126 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని సందర్శించారు. అక్రమ పద్దతిలో ఇంటి స్థలాలు పొందిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అనుచరులు ఇండ్లు కట్టకుండానే తప్పుడు పోటోలు పెట్టి క్రమబద్ధీకరించుకున్న తీరును సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిఫ్లెక్సీలలో ప్రదర్శించారు. 120 గజాల నుండి 1900 గజాల వరకు ఏలాంటి ఫిల్డ్ వెరిఫికేషన్ లేకుండా జీవోలను అడ్డుపెట్టుకోని వారికి కట్టబెట్టడం జరిగిందన్నారు. జగదీష్‌రెడ్డి అనుచరుల భూ కుంభకోణంపై హైకోర్టుకు వెళ్తామన్నారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో ప్రభుత్వానికి తప్పుడు పత్రాలతో తప్పుతొవ పట్టించి స్థలాలు పొందిన వారిపై చర్యలు తీసుకునేంత వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎండి అబిద్, చల్లమల్ల నర్సింహా, పందిరి రాంరెడ్డి, పేర్వాల లక్ష్మణ్ రావు, ధరావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : రైతులందరికి న్యాయమైన పద్దతిలో రైతుభరోసా ఇవ్వాలని మండలంలోని వేపలసింగారం రైతులు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశంలో కోరారు.గురువారం జరిగిన సమావేశంలో ఏడిఏ సంధ్యారాణి మాట్లాడుతూ రైతుభరోసా పథకం అమలులో సూచనల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పూరె రాధా కృష్ణారావు,ఏవో స్వర్ణ, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, సహకార అధికారి బడేసాబ్,ఏఈవో సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి, సంఘం డైరక్టర్లు నాగరాజు, మల్లారెడ్డి, వీరమోహన్‌రెడ్డి, రవి, సీతారాంరెడ్డి, వెంకటరెడ్డి, జోజిరెడ్డి, కుమారి, వెంకటమ్మ,రైతులు ఆదిరెడ్డి,వెంకటరెడ్డి,చిన్నకోటిరెడ్డి, సీఈవో చీకూరి లింగయ్య పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా ఆర్‌డిఒ శ్రీనివాసులు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : ఎంపిపిల పదవీకాలం ముగియడంతో మండల ప్రత్యేక అధికారిగా ఆర్డీవో శ్రీనివాసులు గురువారం ఎంపిడివో కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఎంపిడివో పిండిప్రోలు లావణ్య పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన ఉదయశ్రీ



ప్రజాపక్షం/నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన పత్తిపాటి ఉదయశ్రీ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం జరిగింది. గురువారం ట్రిపుల్‌ఐటీ సీటు సాధించిన విద్యార్థిని ఉదయశ్రీని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎంఎల్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.కార్యక్రమంలో రాఘవరెడ్డి, గోపయ్య, శ్యాం సుందర్‌రావు,యాదయ్య, అనిల్ కుమార్, సైదులు, నవీన్‌కుమార్,బాబా,నాగమణి,కోటమ్మ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓల్డ్ స్టూ డెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెడ్పిహెచ్ఎస్ అనంతరం వారి సహకారంతో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఇతరత్రా ఏ అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని, ఖచ్చితంగా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎండి.సలీమ్, అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ సెక్రెటరీ వెంకటేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఒరుగంటి రమేష్, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జెడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి**



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరి నుండి యాతవాకిళ్ల వరకు రూ.20 కోట్లతో చేపడుతున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని జెడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు.గురువారం ఆయన డబుల్‌రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి మాట్లాడారు.అదే విధంగా మండలంలోని శ్రీనివాసపురం, అమరవరం బ్రిడ్జిల పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఆయన ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు.వర్షాకాలం ప్రారంభమైనందున వావానదారులకు,వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.అమరవరం నుండి అంజలీపురం మీదుగా కొత్తతండా వరకు రోడ్డు విస్తరణ పనులను కొనసాగించాలని అధికారులను కోరారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి



ప్రజాపక్షం/చివ్వెంల: మండలంలోని కుడకుడ గుట్ట చుట్టు ఉన్న సర్వే నెంబర్ 126లోని ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కాపాడాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు ధరావత్ సుమన్ నాయక్ అన్నారు. గురువారం ఆక్రమణకు గురైన భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 59,59ని అడ్డం పెట్టుకోని కొంత మంది అక్రమార్కులు లేనివి ఉన్నట్లుగా చూపించి ప్రభుత్వ అధికారులను తప్పుతొవ పట్టించి రెగ్యూలరైజేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోని, అధికారులను తప్పుతొవ పట్టించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన సమితి పార్టీ నాయకులు మల్సూర్ నాయక్, వినయ్ గౌడ్, సతీష్ పాల్గొన్నారు.

## బీర్ల అయిల్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ పాదయాత్ర



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి మంత్రి ఇవ్వాలని కోరుతూ కప్రాయిపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు ఆపద్భాం దవుడు బీర్ల అయిలయ్యకి అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.కోరుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కప్రాయిపల్లి నుండి యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి పాదాల చెంతకు పాదయాత్ర చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, కట్టకోల హన్మంతు గౌడ్, బాషబోయిన పాపయ్య, బండ అయిలయ్య పాల్గొన్నారు.

## శంకుస్థాపన పనులు ప్రారంభం

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భువనగిరిలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్తు ప్రత్యేక శంకుస్థాపన పనులను జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బీకు నాయక్, భువనగిరి జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా పరిషత్ సీఈవో ఎన్.శోభా రాణి, డిప్యూటీసీఈఓ విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో మురుగు కాలువ నిర్మాణం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు తమ గల్లీలో మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని చెప్పినప్పటికీ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో నాలుగో వార్డు ద్వారకా నగర్ నాలుగో వీధి ప్రజలు స్వచ్ఛందంగా ప్రతి ఇంటికి కొంత డబ్బులు వేసుకొని మురుగు కాలువ నిర్మించుకున్నారు. పాలకవర్గం అధికారులు ఎప్పుడూ నల్ల బిల్లు, ఆస్తి పన్ను, ఇతర పన్నులు వసూలు చేయడం మీద పెట్టిన దృష్టి కనీస వసతులు కల్పనలో విఫలమైందని కాలనీవాసులు అంటున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో మురుగు నీరు వలన దోమలు ఇతర క్రిమి కీటకాల బారిన పడి ఆస్పత్రిలో చేరి అస్వస్థకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇలాంటి చర్యల వల్ల మున్సిపాలిటీ అధికారులపై ప్రజాప్రతితులపై విసుగెత్తి వారి సొంత డబ్బులతో మురుగు కాలువను నిర్మించుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా వెంటనే మున్సిపాలిటీ అధికారులు పాలకవర్గం కళ్ళు తెరిచి అభివృద్ధి పదం వైపు నడపాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా అనురాధ



**ప్రజాపక్షం/ఆలేరు :**ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ పదవికాలం ముగియడంతో ఆలేరు మండలానికి ప్రత్యేక అధికారిగా అనురాధ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీఓ సలీం, ఏపీవో కిషన్, సీనియర్ అసిస్టెంట్ హవీలా, జూనియర్ అసిస్టెంట్ మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జయంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లూరి బడుగు బలహీన హక్కుల కోసం బ్రిటిష్ పై యుద్ధం చేశారని తెలిపారు. నేటి యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, గీత పనివాళ్ల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పందుల యాదగిరి గౌడ్, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భూదాన్ పోచంపల్లిలోని అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఖాతాదారుడు వంగూరు కృష్ణ ఇటీవల మరణించిగా వారి పేరు మీద ఉన్న ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో భాగంగా రూ.2 లక్షల చెక్కు మంజూరు కాగా గురువారం మృతిని భార్య వనజకు అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ చెక్కు అందజేశారు.సీఈఓ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ కర్నాటి బాలసుబ్రమణ్యం, సూరపల్లి రమేష్, ఏలే హరి శంకర్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, కర్నాటి భార్గవి, గుండు కావ్య, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, బ్రాంచ్ మేనేజర్ రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం



**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం :** రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీల పదవీకాలం బుధవారం నాటికి ముగియడంతో గురువారం నుండి జిల్లా అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించడంతో అందులో భాగంగా నారాయణపూర్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఎం.జైపాల్ రెడ్డి మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వీరికి మండల పంచాయతీ అధికారితో కలిసి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పి.జనార్ధన్ రెడ్డి, టిపిఎస్ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు బి. వెంకటేష్, వి.చంద్రశేఖర్ రెడ్డి, పి.శ్రీనివాస్, సాయిరాం రెడ్డి, ఎన్.వినయ్, కే.ఉషయ్య, ఏ.దశరథ, ఎండి.రఫీ, పి.గంగారం, జి.సువర్ణ, ఏ.లక్ష్మి పాల్గొన్నారు.

## పంట మద్దతు ధరకై చట్టం చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రైతులు పండించిన పంటకు మద్దతు ధర కోసం పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కేంద్రం ఇటీవల 14రకాల పంటలకు మద్దతు ప్రకటించింది కాని రైతుల శ్రమకు తోడ్పడేవిధంఅ లేదన్నారు. వ్యవసాయానికి ఖర్చులు భారీగా పెరిగాయని వాటికి అనుగుణంగా మద్దతు ధఅ పెంచాలన్నారు. పండించిన పంటలో పెట్టుబడికి అదనంగా యాబై శాతం ఇస్తామని హామి ఇచ్చి ఇప్పుడు రైతులను మోసం చేసిందన్నారు. రైతుల పట్ల మోడి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు బాగోలేవన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయ్‌భాస్కర్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, పిట్టల శ్రీనివాస్, అంబటి మల్లారెడ్డి, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి, నీట్ విద్యా విధానంపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్లో ఐఐటి, నీట్ ,విద్యా విధానం పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కూర రామ్మోహన్ రెడ్డి (మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు తెలంగాణ) హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఐఐటీ నీట్ శిక్షణ సంస్థ ప్రారంభించి మూడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యని అభినందించారు. విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ బోధించి అధ్యాపకులను అభినందిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో మీ పాత్ర కీలకమైందని అన్నారు. మారుతున్న విద్యా విధానంలో భాగంగా విషయ పరిజ్ఞానంలో మెలికలను వివరిస్తూ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను గమనించి, వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రోత్సహించాలని అధ్యాపకులను కోరారు. ఈ సమావేశంలో పాఠశాలల కరస్పాండెంట్ జలంధర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతు బంధుపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో రైతు బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి పి.నాగమణి అన్నారు. గురువారం స్థానిక సింగల్ విండో భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులందరికీ సకాలంలో విత్తనాలు ఎరువులు అందజేయడం జరిగిందని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులందరికీ సకాలంలో పంట రుణాలు అందజేస్తామ ని అన్నారు. ఈ సమావేశంలో సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, బాజీ చైర్మన్ వాకిడి సంజీవరెడ్డి, డైరెక్టర్లు పంజాల సత్తయ్య గౌడ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/రామన్నపేట:** చేనేత సమస్యలను పరిష్కరించాలని హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశంకు పద్మశాలిం సంఘం రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల రుణాలు, వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని,చేనేత సహకార సంఘాల రుణాలను కూడా మాఫీ చేయాలన్నారు. చేనేత కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## మంత్రి వాసంశెట్టికి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/రామన్నపేట:** ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వాసంశెట్టి సుభాష్‌ను బుధవారం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి విజయవాడలో కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సన్నిహిత స్నేహితుడు వాసంశెట్టి సుభాష్ మంత్రి కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## పెద్ద చెరువుకు మరమ్మతులు




**ప్రజాపక్షం/మోత్కూరు:** పాలడుగు పెద్ద చెరువు కత్వకు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెరువు కత్వ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మ ణ్, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారి రాజారాం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):**ఎంపీటీసీ, జడ్పి టిసి, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో మం డల ప్రత్యేక అధికారి రాజా రాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

## హాస్టల్లో మెనూ పాటించడంపై విచారణ చేపట్టాలి

**ప్రజాపక్షం/మోత్కూర్:** హాస్టల్ విద్యార్థులకు ఆహారం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌సిఓఎస్ రజిని అన్నారు. గురువారం మోత్కూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను సందర్శించి, విచారణ చేసి ప్రిన్సిపల్, కేర్ శోకాలు నోటీసులు అందించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆహార దినుసులు పంపిణీ చేయాలని అన్నారు. పాలు, కూరగాయలు నాణ్యత ప్రతిరోజు పరిశీలించలని, ప్రతిరోజ మెనూలో సూచించిన ప్రకారం వండి విద్యార్థులకు వడ్డించాలని కేర్‌టేకర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు కావలసిన డైనింగ్ ్థనింగ్ అతి త్వరలోనే అందజేయనున్నట్లు, రెగ్యులర్ ప్రిన్సిపల్‌ను వెంటనే నియమించేటట్లు ఉన్నతాధికారులను కోరామని తెలిపారు.

# రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ

ఉమ్మడి జిల్లా డిసిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం చేయబోతున్న శుభవార్తను మరో మూడు రోజుల్లో రానున్నదని ఉమ్మడి జిల్లా డీసీసీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జూలూరు పిఏసిఎస్ ఆధ్వర్యంలో గురువారం జూలూరులో ఓ ఫంక్షన్ హాల్‌లో అందెల లింగం యాదవ్ అధ్యక్షతన రైతు భరోసా పథకం అమలులో అనుసరించాల్సిన విధివిధానాలు రూపకల్పనలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని ఏడు గ్రామాల రైతుల సూచనలు అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ యన మాట్లాడుతూ రైతులకు మేలు జరగదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు భరోసా పేరుతో అన్ని రకాల వ్యవసాయం చేసుకునే రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా విధివిధానాలలో రూపకల్పనలో భాగంగా రైతుల అభిప్రాయ సూచనల సేకరణకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఒకటి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ రెండవది రైతు భరోసా అని స్పష్టం చేశారు. ఏది ఏమైనా రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో రూ.50 కో ట్లతో మూసీ నది ప్రక్షాళన సుందరీకరణ పనులు చేప ట్టి ఇక్కడి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి రైతులకు చేదోడు వాదోడుగా నిలిచి రైతును రారాజుగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరు పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్, డిసిఓ నాగమణి, మండల వ్యవసాయ అధికారి ఏజాస్ అలీ ఖాన్, బ్యాంక్ డైరెక్టర్స్ పి.కిషన్, డి.శ్రీశైలం, ఏం. పెంటయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పక్కీరు మల్లారెడ్డి, బాలాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గొడల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్దగూడెం మాజీ సర్పంచ్ ఫక్కీరు సుధాకర్ రెడ్డి, సీఈవో రెబ్బాస్, నర్సింహ్మా వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు మాక్తాల రమేష్ గౌడ్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# త్వరలో అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





**ప్రజాపక్షం/పాలకవీడు :** రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టులో రూ.31వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపిడివో,పోలీస్‌స్టేషన్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈప్రాంతాన్ని గతంలో ఇప్పుడు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు విశేషంగా కృషి చేస్తున్నాను అన్నారు. రూ.9 కోట్లతో పాలకవీడు నుండి అలింగాపురం వరకు, రూ.2.50 కోట్లతో చెరువు తండా నుండి దేవ్లా తండా వరకు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తామని రేషన్‌కార్డులు కలిగిన వారందరికి సన్నబియ్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎంహెచ్‌వో కోటాచలం, తహసీల్దార్ శ్రీదేవి, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## రాజగోపురం నిర్మాణ పనులకు శంకుస్థాపన

**చింతలపాలెం(మేళ్లచెర్వు)లో :** మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.55లక్షలతో రాజగోపురం నిర్మాణ పనులకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేసి శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మలు మంత్రికి తీర్ధప్రసాదాలను అందచేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజన్‌నంద లాల్ పవార్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ జ్యోతి, ఎంపిడివో అస్గల్‌అలీ, తాజా మాజీ ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి గోవింద రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలి

**నేరేడుచర్లలో :** నేరేడుచర్ల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బి.ప్రకాష్‌తో కలసి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. నేరేడుచర్లలో గతంలో రూ.10కోట్లతో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్ 3 కెనాల్ ఉండి శిశు బాల మందిర్ స్కూల్ వరకు రూ.1.30 కోట్లతో చేపట్టే సిసిరోడ్డు, రూ.2కోట్లతో సిసి,బిటిరోడ్డు శాంతినగర్ నుండి కమలానగర్ వరకు, రూ.1.30కోట్లతో పట్టణంలో సిసి రోడ్డు పనులకు సంబంధించి సమీక్షించారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన వెం టనే పనులు చేపట్టాలన్నారు. మున్సిపాలిటి పరిధిలో సమస్యలపై వార్డుల కౌన్సిలర్లు మంత్రికి వివరించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైతే చర్యలు చేపట్టాలని, టాక్స్ కలెక్షన్ నిర్దేశాల మేరకు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసు లు,మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ అలకసరిత, వార్డు కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ సురేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మం డల తహసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో తీవ్ర జ్వరాలతో, విరోచనాలు,వాంతులతో ఇబ్బంది పడుతున్న బాధితులను దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బందితో కలసి ఆయన మెడికల్ క్యాంపును సందర్శించారు.మెడికల్ క్యాం పులో భాగంగా ఎస్సీ కాలనీలో పలు వీధుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏఎన్‌ఎం విజయలక్ష్మి,కళ్యాణి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి రవి,బాలచంద్రుడు, ఆశా కార్యకర్తలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గోపాలమిత్రలు



**ప్రజాపక్షం/హాలియా :** పశుగణాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న గోపాల మిత్రలకు పెండింగ్‌లో ఉన్నటువంటి పిఆర్‌సి బకాయిలు, వేతనాలు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మారబోయినరవీందర్ ముదిరాజ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు మిగతా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గత 23 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మమ్మల్ని శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి మీ సమస్యలన్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు మహేష్, బందయ్య, బిచ్చిరెడ్డి, రఘురామకృష్ణ, శివకుమార్, విశ్వనాథ్,దశరథం, ఎండి.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాబ్ మేళాకు విశేష స్పందన



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** :ఇమ్మార్టికల్స్ లెర్నింగ్ హైదరాబాద్ సహకారంతో ఎం జి యు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 400 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు డైరెక్టర్ డాక్టర్ వై. ప్రశాంతి తెలిపారు. ఐటీ నాన్ ఐటి రంగాల్లో అవకాశాలకు గాను బీటెక్ ఎంసీఏ బీఎస్సీ కంప్యూటర్స్ ఇతర డిగ్రీ అర్హతతో విద్యార్థులు హాజరైనట్లు , 150 మందికి పైగా విద్యార్థులు ఆన్లైన్ ఇంటర్వ్యూ ఎదుర్కొన్నట్లు తెలిపారు. కిరణ్ టీం , ఇమర్టికుస్ లెర్నింగ్ , హైదరాబాద్ నివా భూపా కంపెనీ నుండి పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో విప్రో , టీసీఎస్ , జేపీ మోర్గాన్ , మోర్గాన్ స్టాన్లీ , కేపీఎంజి , గోల్డుమన్నా సచ్ , హెచ్ ఎస్ బీసీ తదితర కంపెనీ లు పాల్గొన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ప్లేసెమెంట్ సెల్ , డైరెక్టర్ , డాక్టర్ వై. ప్రశాంతి తెలిపారు.

# మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా విద్యాసాగర్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల ప్రత్యేక అధికారిగా విద్యాసాగర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ ప్రజాప్రతి నిధులు ఎంపీపీతో సహా ఎంపీటీసీల ఐదు సంవత్సరాల పదవీకాలం నేటితో ముగిసిన సందర్భంగా ప్రత్యేక అధికారిగా ఆయనను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన దరిమిలా ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. మళ్లీ కొత్తగా మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు ఎన్నికయ్యేంతవరకు ఆయన ఈ బాధ్యతలను నిర్వర్తిస్తారు. ప్రస్తుతం ఆయన జిల్లా చేనేత జౌళి సహాయ సంచాలకులుగా పనిచేస్తున్నా ఇది అదనపు బాధ్యతలని మండల అభివృద్ధి అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన హర్షవర్ధన్



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి మెట్టు హర్షవర్ధన్ బాసర త్రిబుల్ ఐటీలో స్థానం సాధించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేగెట్టి రమాదేవి, ఉపాధ్యాయులు హర్షవర్ధన్,కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు అఖిలపక్షం నాయకులను ఆహ్వానించరా..?

**ప్రజాపక్షం/అనంతగిరి :** మండలాభివృద్దిలో అఖిలపక్షం నాయకులు ఎల్లప్పుడు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ తోడ్పాటును అందిస్తున్నామని,కానీ మండలాభివృద్ధిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు అఖిపలక్ష నాయకులను ఆహ్వానించకపోవడం సరైన పద్ధతి కాదని సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండల కేంద్రంలో నూతన రెవిన్యూ,ఎంపిడివో,పోలీస్ నూతన కార్యాలయాల శంకుస్థాపనకు విచ్చేసారని,ఈ కార్యక్రమం మండలాభివృద్దిలో భాగంగా పరిగణించాల్సిన విషయమన్నారు. మంచి కార్యక్రమానికి అఖిలపక్ష నాయకులను ఆహ్వానిస్తే బాగుండేదని, గత ప్రభుత్వాలు ఈ విధానాన్ని అనుసరించాయని ఆయన గుర్తు చేశారు. ఇది అధికారుల తప్పిదమా లేక ప్రజాప్రతినిధుల తప్పిదమా తెలియదు కానీ అఖిల పక్షం నాయకులను ఆహ్వానించకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# రైతుభరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ



**ప్రజాపక్షం/చింతల-పాలెం:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల కొరకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన రైతుభరోసా పథకంపై గురువారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు రైతులు మాట్లాడుతూ 10 ఎకరాల వరకు రైతుభరోసా పథకం వర్తింప చేయాలని,రైతులకు సబ్సిడి రూపంలో సేంద్రీయ ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందించాలన్నారు.కౌలురైతులను గుర్తించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని,పంటలకు మద్దతు ధర కల్పించాలని, ప్రకృతి వైపరిత్యాల వలన పంటకు నష్టం జరిగితే నష్టపరిహారం అందించాలని రైతులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పద్మ, అసిస్టెంట్ రిజిస్ట్రర్ అంజయ్య, ఏవో శ్రీనివాస్‌గౌడ్, ఎన్‌డిసిబి బ్రాంచ్ మేనేజర్ మొహినుద్దీన్,పిఏసిఎస్ చైర్మన్ వేముల రంగాచారి, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి









సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం(కామ్రేడ్ ధర్మభిక్షం భవన్)లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించారన్నారు. సాయుధ పోరాటానికి ఊతమిచ్చిన మొదటి అమరుడుగా చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. నేటి విద్యార్థి, యువకులకు ఆయన ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్ రావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూర సైదులు, కామేష్, పల్స రాజు, బండారు శ్రీను పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్‌లో:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధు డు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని గురువారం మండలంలోని శ్రీనివాసపురంలో ఘనం గా నిర్వహించారు.దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ భూమి,భుక్తి,విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు.కొమరయ్య పోరాటం ప్రజలు ఏనాటికి మరువరన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల వెంకటచంద్ర, సిఐటియూ మండల కన్వీనర్ బండి గోపి, బిందు, వెంకటేశ్వర్లు, సైదమ్మ,బొల్లేపల్లి తిరుపతమ్మ,లక్ష్మీ, వెంకటమ్మ,రాములమ్మ, సైదులు పాల్గొన్నారు.

**మునగాలలో:** తెలంగాణసాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యుడు తుమ్మ సతీష్ , ఒట్టెపు చిన్న సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అమరుల స్మారక భవనంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో:** సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జిఎంపిఎస్ ఆధ్వర్యంలో కొమురయ్య 78వ వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు ఏపూరి సోమన్న, బుక్క రాజు, తిరుపతి పాల్గొన్నారు.

**సూర్యాపేటలో:** భూమి, భుక్తి, వెట్టి చారికి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట వేగుచుక్క కామ్రేడ్ దొడ్డి కొమురయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన 78వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల సైన్యాన్ని ఎదిరించిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కడవెండి గ్రామంలో భూస్వాములు, వారి అనుచరుల ఆగడాలను ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో కొమరయ్య అగ్రభాగంలో ఉన్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, నాయకులు కోట గోపి, జె నరసింహరావు, శేఖర్, గోవింద్, సైదమ్మ, రజిత, రవి, ఎం రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు. అనంతరం జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు వీరబోయిన రవి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 1వ వార్డు కుడకుడలో దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కోదాడలో :** పెత్తందారి,రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలను చైతన్యవంతం చేసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ము త్యాలు అన్నారు.గురువారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో దొడ్డి కొమరయ్య 78 వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి,భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం పోరాటం చేసి పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు కొమరయ్య అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ,పాపాచారి, దాసరి శ్రీనివాస్, భీమయ్య,మరియన్న,నక్క గోపి,పద్మ,గంట నాగరాజు,భూమా శ్రీను పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్‌లో:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో కొమురయ్య విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పూలమాలలు శ్రీనివాసులు అర్పించారు. ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, తాజా మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్య దర్శులు, ఉపాధక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్‌లో :** దొడ్డి కొమరయ్య ఆశయాలకు నేటి ప్రభుత్వాలు అవల ంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజల పక్షాన ముందుండి పోరాడాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నకు వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి అర్పించారు. మోత్కూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఉన్న దొడ్డి కొ మురయ్య విగ్రహానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నరసయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, సిపిఐ నాయకులు తాడూరు లక్ష్మీ నరసయ్య, తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరులో:** తెలంగాణ సాయుధ పోరాట యోధు దొడ్డి కొమురయ్య విగ్రహం ట్యాంక్ బండి పై ఏర్పాటు చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ పర్వతాలు అన్నారు. గురువారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో సభాధ్యక్షులు మంగ నరసింహులు ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ జూకంటి రమేష్, వైస్ ప్రెసిడెంట్ జన బిక్షపతి, బండ వీర మల్లయ్య, సంయుక్త కార్యదర్శి ప్రేరేపి శ్రీశైలం, సలహాదారులు పిక్క శ్రీనివాస్, కూల నరసింహులు, బండ శ్రీనివాస్, నాయకులు కడకంచి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు ఉట్కూరు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(యం)లో:** కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోరేబిక్షపతి,మాజీ అధ్యక్షులు కోరె బీరయ్య, మాజీఉపాధ్యక్షులు మజ్జిగ నరసయ్య, కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు, ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య ప్రధాన కార్యదర్శి ,బండ శివాజీ కోశాధికారి,కంబాలపల్లి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు జెట్టచిరంజీవి,కురుమ కులస్తులు,జెట్ట యాదగిరి, సోమయ్య,మల్ల క్రాంతి,మజ్జి అశోక్ పాల్గొన్నారు.

**బీబీనగర్‌లో :** నేటి యువత దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు సోమ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య భూమి, విముక్తి కోసం పోరాటం చేశారని అన్నారు. ఆయన ఆశయాల కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జానా సత్యనారాయణ, రాజేశ్వర్, మంగ అశోక్, సోమ ముత్యాలు, గొంజి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురంలో :** మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు మంగ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కురుమ 78వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గణం అంజయ్య, కేవైసి మండల ప్రధాన కార్యదర్శి కోడూరి అశోక్, కోశా ధికారి మంగ పర్వతాలు, ఉపాధ్యక్షులు బర్లా నరసింహ, చెరుకుపల్లి బీరయ్య, చెరుకుపల్లి నరసింహ పాల్గొన్నారు.



తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలి అమరుడు కొమరయ్య అని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ అన్నారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.శ్రీనివాస్, బీ.గాలయ్య, ముత్యాల అంజయ్య, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**భువనగిరిలో :** తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట వీరుడు, పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేటు కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సి కార్పొరేషన్ ఈడి శ్యాం సుందర్, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామారావు, అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

**మిర్యాలగూడ:** దొడ్డి కొమురయ్య ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కొమురయ్య నాడు అనేక పోరాటాలు సాగించారన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను సాధించడంతోపాటు ప్రజా సమస్యలపై ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, ఎండి.అంజాద్, వీరాచారి, ఊర్మిల, రమేష్, సైదులు, రామ్మూర్తి, హరిబాబు, బాబునాయక్, వదూద్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండలో :** భూమికోసం, భుక్తి కోసం చేసిన పోరాటం కాలక్రమేనా తెలంగాణ సాయుధ పోరా టానికి దారి తీసిందని, ఈ పోరాటంలో ప్రాణాలను కోల్పోయిన దొడ్డి కొమరయ్య తెలం గాణ సాయుధ పోరాటానికి ఆద్యుడిగా నిల్చాడని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, హౌసింగ్ పిడి, జిల్లా బిసి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లిలో :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి, విముక్తి కోసం పోరాడిన వ్యక్తి దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో నర్ర రాఘవ రెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, నాయకులు అర్ధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలని విద్యాసంస్థల బంద్ విజయవంతం



**మునగాల:** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై జూలై 4న వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలకు బంద్ పిలుపునివ్వడంతో గురువారం ఏఐఎస్ఎఫ్ మండల కమిటి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శివ మాట్లాడుతూ తక్షణమే నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రిని మంత్రి వర్గం నుండి తొలగించాలని, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో నష్టపోయిన విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి పేపర్ లీకేజీలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటూ ఎవరైనా పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎం. యశ్వంత ఎ. శివ, వెంకటేష్, చందు, ముస్తాఫా, సందీప్, వాసు, గోపి తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** నీట్ పరీక్షను రద్దు చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు చందర్‌రావు, వైజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.భిక్షం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో సంఘాల నాయకులు భాను,ప్రవీణ్,చరణ్, ఉదయ్,గోపి, అబ్రహం, శ్రీను,సతీష్, పాల్గొన్నారు.

**మోతెలో:** నీట్ పరీక్షల స్కాంపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవ్ రాజు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా గురువారం మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు దోసపాటి చిరంజీవి, చల్ల గణేష్, మహేష్, సాయి, సతీష్, విప్లవ్ పాల్గొన్నారు.

**కోదాడలో:** నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని పివైఎల్, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్,పిడిఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్‌లో లీకేజీ మూలంగా 24 లక్షల మంది విద్యార్థులు అన్యాయానికి గురైన కనీసం స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా గురువారం పట్టణంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల, యువజన సంఘాల నాయకులు చేపూరి కొండలు,ధరావత్ రవి,తమ్మనబోయిన నరేష్, వేణు, అనంతుల రాము,కడారుమధు, యశ్వ ంత్, నరసింహారావు,సిద్దు,బొల్లెద్దు చందుకుమార్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

**నేరేడుచర్లలో :** నీట్ పరీక్షలో జరిగిన లీకేజీలకు నిరసనగా పట్టణంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల నాయకులు చిలకరాజు శ్రీను,యడ్ల సైదులు, షేక్ ఇస్తియాక్ మాట్లాడుతూ నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్నారు. పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరిగా నెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వపాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నపరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో మచ్చ రవి,సుబ్బు, సతీష్, సాత్విక, అరుణి అకిరానందన్, వేదాంత్‌పార్థు, జయంత్ పాల్గొన్నారు.

**భూదాన్ పోచంపల్లిలో:** దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్, నెట్ పరీక్షల పేపర్ లీకేజ్ పై సమగ్ర విచారణలు జరపాలని, లీకులకూ కారణమైన ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలని కోరుతూ మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



గురు వారం ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థలు బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్య దర్శి రావుల అనిల్, యస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు గంగాదేవి సాయి, మండల అధ్యక్షులు నారి మహేష్, టౌన్ ప్రెసిడెంట్ కుక్క అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(యం)లో:** నీట్, నెట్ పరీక్షల లీకేజీ పై విచారణ చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మండల కేంద్రం, గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థల బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు లోడి మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు గడ్డం హరీష్ గౌడ్, చేపూరి సోమేశ్వరసాయి, కందాడి మధు, ఎలిమినేటి సాయి, బొంగు హర్ష, దిగొజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరులో:** నీట్, నెట్ పరీక్షల లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నీట్, నెట్ పరీక్షల లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని ఎండగడుతూ గురువారం మోత్కూరు మండల కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాలలు, స్కూల్స్ బైకట్ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌స్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, ఏస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మెంబర్ బుర్రు అనిల్, ఎన్ఎస్‌యుఐ టౌన్ నాయకుడు బీసు రాహుల్, ఏస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పల్లపు మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్టలో:** నీట్ పేపర్ లీకేజిని నిరసిస్తూ నీట్ ఎగ్జామ్‌ను రద్దుచేసి మళ్లీ నిర్వహి ంచాలని కోరుతూ దేశవ్యాప్తంగా విద్యార్థి యువ జన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు యాదగిరిగుట్టలో అఖిల భారత యువజన సమైక్య (ఏఐవై ఎఫ్) ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వ హించారు. సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వ హించిన నీట్ ఫలితాలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్ ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నరసింహ, కంబాల నరసింహ, పాల్గొన్నారు.

**వలిగొండలో:** దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా వలిగొండ మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠ శాలలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెడికల్




విద్యార్థుల నిర్వహించే ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతోకలనుల నిరసిస్తూ జాతీయ పరీక్షల సమగ్రతలను కాపా డాలన్నారు. బందులో భాగంగా పులిగిల్ల,గోకారం, అరూరు,సంగెం గ్రామాలలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఫర్దిన్, పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్,మండల సహాయ కార్యదర్శి వేములకొండ వంశీ చెరుక సుదర్శన్ యాసోబు ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బైకాని గణేష్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేడి దేవేందర్, సంగి కృష్ణ, అనిల్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**మోటకొండూరులో:** నీట్ పేపర్ లీకేజీలకు కారణమైన ఎన్‌టిఏ సంస్థను రద్దు చేసి, నీట్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని కోరుతూ ఆలిండియా విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యచరణ కమిటీల పిలుపుమేరకు ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బీరకాయల మధులు విద్యాసంస్థలు బందు చేయించి ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ




కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు బొలగాని అశోకు, ఎన్ఎస్‌యుఐ టౌన్ ప్రెసిడెంట్ ఇప్ప మహేష్, బీరకాయల కిరణ్, గడ్డం మహేష్, దేవరకొండ కార్తీక్, వీర్లమని, మత్స్యగిరి, లెనిన్ గౌడ్, నరసింహ, దినేషు శ్రీశైలం, వినయ్ కుమార్, ప్రదీప్, సోహెల్, శివ ప్రసాద్,గిరి, శివ,రాము,శ్రవణ్,ఉదయ్, పాల్గొన్నారు.

**నందికొండలో:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మంగళ వారం ఎన్ఎస్‌యు ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యా సంస్థల బంద్ సంపూర్ణమైంది. ఉదయాన్నే విద్యార్థి సంఘ నాయకులు పట్టణంలోని విద్యా సంస్థలన్నీ మూసివేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షల లీకేజీ పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏ విధంగా అసమర్థంగా పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్ టి ఏ ను రద్దు చేయాలని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు మను నాయర్, అభిషేక్, బాలాజీ, సురేష్, ఖాసిం,ధనుష్, వంశీ, సంయుత్, రహమత్, సాయి కిరణ్ రెడ్డి, మోహన్, ఇర్ఫాన్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**దేవరకొండ:** గురువారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా కేజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ విజయవంతం చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, యూఎస్ఎఫ్ఐ నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకాంత్‌లు మాట్లాడారు. విద్యా సంస్థల బంద్‌కు సహకరించిన విద్యార్థులకు, తల్లితండ్రులకు, మేధావులకు, విద్యా సంస్థల యజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, యూఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మ ణ్, సాయి, శ్రీకాంత్, కార్తీక్, రాహుల్, శోభన్, అరుణ్, అల్తాఫ్, జ్యోతి మాధవి, అంజలి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.








**వేములపల్లిలో:** నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా ఏఐవైఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ పుట్టల మధు ఏఐఎస్ఎఫ్,ఆధ్వర్యంలో వేములపల్లి మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ, మోడల్ పాఠశాలలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు జిల్లా యశ్వంత్, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, పఠాని శ్రీను, అంజి, సోమేష్, రాహుల్, శివ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడులో:** నీట్ పరీక్షలు రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చాపల విప్లవ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విద్యాసంస్థల బందు సంద ర్భంగాఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వ ర్యంలో బంద్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి గోపగోని ఉదయ్ , ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్య దర్శులు బండారు శంకర్, మల్లేష్, పుల్కారం ఆంజనేయులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశి కృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ:** పేపర్ లీకేజీకి గురైన నీట్ పరీక్షను కేంద్రం రద్దు చేసి తిరిగి పకడ్బందీగా నిర్వహించాలని డిమాంఢ్ చేస్తూ గురువారం చేపట్టిన దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎఫ్ఐ డివిజన్ గౌరవ అధ్యక్షుడు ధీరావత్ లింగానాయక్ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల డివిజన్ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, భూక్య వంశీధర్, శ్రీకాంత్, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

**గట్టుప్పల :** నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్షను నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు గట్టుప్పల మండలంలో భారత్ బంద్ సంపూర్ణంగా జరిగింది. నీట్ ప్రవేశ పరీక్ష అవకతవకల వలన 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్స ంహ్మా, మలిగె శివ, బొట్టు శ్రీకాంత్, శ్రీశైలం, యాదగిరి, జ్యోతి, మహేశ్వరి, అనుష,పూజ తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ ఆదరణ తగ్గని సురభి పౌరాణిక నాటక ప్రదర్శన



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో సురభి పౌరాణిక నాట్య మండలి ఆధ్వర్యంలో అద్భుతంగా నాటక ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా శ్రీ శారద విజయ నాట్య మండలి సురభి వారిచే గొప్ప పౌరాణిక నాటకం సతీ సావిత్రి, ఉచిత నాటకం ప్రదర్శన, సావిత్రి, సత్య వంతుల వివాహం సత్యవంతుని మరణం, యమ ధరమ రాజు ల స్వయం గా వచ్చి ప్రాణములు హరిచుట అంత సావిత్రి యముని వెంబడనిచ్చుచు యమ లోకం పోయి యథానిచే తిరిగి భూలోకం వచ్చుట అద్భుతం దృశ్యం సెట్టింగ్ ల తో నాటకం ప్రదర్శన చేసారు. వీరి నాటక ప్రదర్శన సమయం కొన్ని సన్నివేశాలు అద్భుతంగా ప్రదర్శించడంతో, కళాకారుల నటన చైతూర్యానికి ప్రేక్షకులు తమను తామే మై మరిచి పోయి ఈలలు, చప్పట్లతో ప్రదర్శన శాలను మారుమోగించారు. ఈ కంప్యూటర్ కాలంలో కూడా నాటకాలను అద్భుతంగా ప్రదర్శించినందుకు సురభి నాటక మండలి కి ప్రేక్షకులు ప్రత్యేకంగా వారి కృషికి దాసోహమైనారు. ప్రదర్శన అనంతరం నాట్య మండలి కళాకారులను, సభ్యులను అభినందించారు.ఈ నాటక ప్రదర్శన కు ముఖ్య అతిధులుగా నార్కట్ పల్లి మాజీ జడ్పీటీసీ దూది మెట్ల సత్తయ్య , మట్టి పల్లి శ్రీను లు విచ్చేసి నాటకాన్ని వీక్షించారు.

## మంత్రి కలిసిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు :** రాష్ట్ర వ్యవసాయ శాఖ, కోపరేటివ్ సొసైటీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిసిసిబికి అవసరమైన వివిధ రకాల రుణాలు అందించేందుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా గతంలో డిసిసిబి బ్యాంకుల నుండి రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పలువురు డిసిసిబి చైర్మన్లు కుంభం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

## నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నార్కెట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కోసం రూ. 25.00 వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య, ఎల్లారెడ్డి గూడెం మాజి ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సబ్సిడీలను తక్షణమే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న ఎస్‌సి పరిశ్రమలకు రావాల్సినటువంటి సబ్సిడీలను తక్షణమే విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ వలంపట్ల వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్‌ఓ రాజ్యలక్ష్మీ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు పాలకులు హామీలతో ప్రగల్భాలు పలుకుతున్నారు తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత కెసిఆర్ ప్రభుత్వ హాయాంలో దళిత బంధు పథకం పేరుతో దళితులకు రావాల్సినటువంటి సబ్సిడీ రుణాలు, కార్పోరేషన్ ద్వారా వచ్చే రుణాలను నిలిపివేసి కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు అడపా దడపా ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన దళితులందరికి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. గత పదేళ్లుగా రేషన్ కార్డులు నోచుకోని ఎంతోమంది దళితులు ఉన్నారని వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. దళిత వార్డులలో ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించి వాడలను అభివృద్ధి చేయాలన్నారు. అదే విధంగా విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25శాతం సీట్లను దళితులకు ఉచితంగా ఇవ్వాలన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో దళితులను జాగృతి చేసి డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వలంపట్ల సుధాకర్, వి.దాస్, శ్యామ్, శ్రీను, అశోక్ ఉన్నారు.

## ప్రత్యేక అధికారిగా శ్రీనివాసరావు బాధ్యతలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** వేములపల్లి మండల ప్రత్యేక అధికారిగా డి శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో ఎంపిపిల పదవి కాలం పూర్తి కావడంతో వారి స్థానంలో పరి పాలన సౌలభ్యం కోసం ప్రత్యేక అధికారులను నియమించడంతో జెడ్పి సీఈఓ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన ఈ మండలానికి ప్రత్యేక అధికారిగా వచ్చారన్నారు. గతంలో వేములపల్లి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించి మళ్ళీ ప్రత్యేక అధికారిగా రావడం గమనార్హం.

## ధాన్యానికి మద్దతు ధర చట్టం తీసుకురావాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని కోరారు.మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ కూడా ఇవ్వాలన్నారు.రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి వెంటనే నూతన రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా డబ్బులను వెంటనే జమ చేయాలని కోరారు.వీటితో పాటు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.రైతుల సమస్యలు పరిష్కరించకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల దేవిరెడ్డి మల్లారెడ్డి,నాయకులు పుల్లెంల శ్రీకర్, జూకురి నాగయ్య,బొంగరాల వెంకటయ్య,యరమాద మాధవ రెడ్డి,మునగాల నారాయణరెడ్డి,బొంగరాల యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు



**ప్రజాపక్షం/నందికొండ :** మహిళ మెడలోంచి బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు లాక్కెళ్లిన ఘటన నందికొండ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే. నందికొండ మున్సిపాలిటీ స్థానిక హిల్ కాలనీకి చెందిన ఒక మహిళ పెద్దవూరలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. సాయంత్రం పాఠశాలలో తన విధి నిర్వహణ ముగియగానే తిరిగి స్కూటీ పై హిల్ కాలనీకి పయనమవుతుండగా స్థానిక హిల్ కాలనీలో ఉన్న ఫిల్టర్ హౌస్ వద్దకు రాగానే స్కూటీని స్లో చేయడంతో ఎప్పటినుంచో కాపు కాసిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు సదరు మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును లాగి ఆమెను పక్కకు తోసేసి పరారయ్యారు. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.హైదరాబాదులోనే కాక స్థానికంగాకూడా చైన్స్ స్నాచర్లు తయారవడం స్థానిక మహిళలు భయాందోళన చెందుతున్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

### ✻ ఎంపిడిఓ అనురాధ

**ప్రజాపక్షం/చండూరు :** గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజావాణితో గ్రామంలో ఉన్న సమస్యలకు త్వరగా పరిష్కార మార్గం ఉంటుందని ఎంపిడిఓ అనురాధ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొని మాట్లాడుతూ జిల్లా ,మండల కేంద్రాలకు వెళ్ళకుండా గ్రామంలోనే ప్రజావాణి ద్వార తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఇడికూడ గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామ కాంగ్రెస్ నాయకులు పంతంగి గిరిగౌడ్ అధికారుల దృష్టకి తీసుకుపోయాడు. ఇంక నుండి ప్రతి గురువారం ప్రతి గ్రామంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## జిపి కార్మికులకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



**ప్రజాపక్షం/చందంపేట:** గ్రామ పంచాయతీ కార్మికులకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిల్లాపురం గ్రామ పంచాయతీ కార్మికుడు వాటర్ మెన్ కూన సందీప్ మంగళవారం బైక్‌పై వెలుతూ అదుపు తప్పి చెట్టును ఢీకొని మరణించడం జరిగింది గురువారం సందీప్ మృతదేహానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనెరామస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జిపి కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం వారికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేదని, ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మండల నాయకులు బోజ్య, దేవరాజ్, దేవయ్య, వెంకటమ్మ, కవిత, నర్సింహా, ఉన్నారు.

## కుమార్‌కు రాష్ట్ర ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతడి కుమార్‌కి ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య కోరారు.గురువారం ఎరుకల సంఘం ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందు గాను ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి,మంత్రి వెంకట రెడ్డికి సంఘం తర పున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి కందుల అంజయ్య, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ , జిల్లా ఉపాధ్యక్షులు రుద్రాక్ష అంజయ్య, జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్, యువజన నాయకులు కూతాటి శ్రీను, మానుపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం నాయకులు ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/చండూరు :** ఉదోగ్యాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు నిరసనగా జూలై 5న బిజెవైఎం చేపడుతున్న ఛలో టిజిపిఎస్‌సి భవన్ కార్యక్రమాన్ని తీసుకున్నందున పోలీసులు చండూరు బిజెవైఎం నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయ్యినవారిలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, నాయకులు బొబ్బిలి శివ, పేర్ల గణేష్, పెసర్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డిలకు ఘనంగా వీడ్కోలు





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల పదవి కాలం ముగియడంతో గురువారం మండల కేంద్రంలోని విష్ణుకాంప్లెక్స్‌లో వీడ్కోలు సమావేశంను స్థానిక నాయకులు ఏర్పాటు చేసి ఘనంగా వారికి వీడ్కోల్ పలికారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు ప్రభుత్వ నిధులతో పాటు తమ సొంత నిధులు వెచ్చించి కొండమల్లేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు కల్పించి, చౌరస్తాలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించి, పేదలకు ఇండ్లు కట్టించి, గ్రామాలలో బోర్లు వేయించి, డ్రైనేజిలను నిర్మించడంతో పాటు ఆర్టీసి బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించి, పేదింటి ఆడపిల్లలకు పెండ్లి ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం త్వరలో ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్లను పూర్తి చేస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల అభివృద్ధి, మండలానికి ఒక ఇంటర్‌నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలు తీరుస్తుందని అన్నారు. బ్లాక్ మెయిలర్స్, డ్రగ్స్ సరఫరా దారులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని పోలీస్ శాఖకు సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంపిపి రేఖ శ్రీధర్ రెడ్డిలు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. అధికారంలో లేకున్న మండల ప్రజలందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని వీడ్కోలు సమావేశంలో అన్నారు. అనంతరం ఎంపిపి, ఎంపిటిసి సభ్యులను ఎంఎల్‌ఏ శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షుడు విరహత్‌అలి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, జెడ్పి సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జెడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, ఎంపిటిసిలు జగన్, రమావత్ రాణిరాజు, సుమలత భాస్కర్, తిరుపతమ్మ, రజిత, చెన్నగోని శివగౌడ్, లక్కిదాస్, ఎంపిడిఓ రాంరెడ్డి, బాల్‌రాజ్‌రెడ్డి, డిఎస్పి గిరిబాబు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, వివిధ శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన స్పెషల్ ఆఫీసర్‌గా గురువారం వెంకటేశ్వర్లు నియమితులైయ్యారు. పంచాయతీ సెక్రటరీలకు, ఎంపిడిఓ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ మెను ప్రకారం వసతి గృహంలో భోజన సౌకర్యలు కల్పిస్తున్నార లేదా అని తెలుసుకొని వసతి గృహాలలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తానని తెలిపారు. వసతి గృహంలోని వంట శాలను పరిశీలించారు. సీతారంపురం గ్రామంలోని వసతి గృహం మూతపడిందని తెలుపగా వసతి గృహం తెరిపించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెలతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దేవిక, ఇంచార్జీ ఎంపిఓ ధనుంజయ్, దేవేందర్, పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు నివాళులర్పించి మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/ (నల్లగొండ) కనగల్ :** కనగల్ మండలం బాబాసాహెబ్ గూడెంకి చెందిన నల్లగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లబోతు సైదిరెడ్డి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో గురువారం మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యం కల్పించారు. కుటుంబ పెద్ద కోల్పోయిన వారికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎంపిపికి సన్మానం



**ప్రజాపక్షం/వేములపల్లి:** గత ఐదు సంవత్సరాలుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సేవ చేసుకుంటూ ప్రజల కోసం అనునిత్యం పాటుపడిన మాజీ ఎంపీపీ పుట్టల సునీత కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని పదవి పోగానే బాధ్యత అయిపోయిందని బాధపడకూడదు కార్యకర్తగా కూడా ప్రతి ఒక్కరికి సహాయపడడానికి ముందుండాలని చేసిన సాయం ఊరికే పోదని ముందు ముందు మరిన్ని పెద్ద పెద్ద పదవులు అధిరోహించే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన ఆర్జున్, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుట్టల శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల వెంకన్న, మాజీ ఎంపీటీసీలు పల్ల వీరయ్య ,మండల నాయకులు చంటి, గిరి, ఆది,సోయల్ పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

### ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్



**ప్రజాపక్షం/డిండి :** బిజెపి పాలిత రాష్ట్రాలలో పేపర్ లీకులు జరుగుతున్నా ప్రధాని నరేంద్రమోడీ స్పందించకపోవడం అప్రజాస్వామికమం అని మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపర్ లీకుల కారణంగా మసకబారుతున్న దేశ ప్రతిష్ట దేశ ప్రధాని మౌనం వీడి విద్యార్థుల పక్షాన మాట్లాడకుంటే సంఘటిత ఉద్యమాలను ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో పేపర్ లీకులు జరుగుతున్నా నరేంద్రమోడీ స్పందించకపోవడం అప్రజాస్వామికం అని, పేపర్ లీకుల కారణంగా దేశ ప్రతిష్ట మసకబారుతుందని పరీక్షా ప్రశ్నా పత్రాల లీకేజీలభారత దేశంలో సాధారణం అయ్యాయని పోటీ పరీక్షల నిర్వహణలో టెస్టింగ్ ఏజెన్సీలు విఫలం అయ్యాయని, ఈ విషయాలపై దేశ ప్రధాని మౌనంగా ఉండడం చూస్తూ లీకేజీలు జరుగుతున్న రాష్ట్రాలు అన్ని బిజెపి పాలిత రాష్ట్రాలేనని అందుకే మోదీ మౌనంగా ఉంటున్నారని పేపర్ లీకేజిలకు బిజెపి నేతలు కారణమనే అనుమానాలు తమకు ఉత్పన్నమౌవుతున్నాయని వారు అన్నారు. 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నీట్ బాధిత విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయకుంటే భవిష్యత్‌లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించార్రు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్, యూఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైమూద్, అజయ్, భాను, అనిల్, సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాస్మోటిక్,మెస్ చార్జీలు పెంచాలి



**ప్రజాపక్షం/నిడమనూరు:** సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టలను కెవిపిఎస్ బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, హాస్టల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని విద్యార్థులకు నోట్ పుస్తకాలు దుప్పట్లు పెట్టెలు అందజేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టి పిల్ల బాగోగులను సిబ్బంది చూసు కోవాలన్నారు. రెండు మూడు హాస్టళ్లకు ఒకే వార్డెన్ ఇన్చార్జిగా ఉండడంతో విద్యార్థుల బాగోగులు పట్టించుకునే వారు లేకుండా పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వింజమూరు శివ, మండల నాయకులు కుంచం శేఖర్, వింజమూరు కిరణ్, రావులపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరు కావాలి

### అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రభుత్వం మండలాల్లో, గ్రామాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు విధిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని రామచంద్రగూడెం,సీతారాపురం కాలనీల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.మున్సిపల్ కమీషనర్ యూసుఫ్ ఉన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన రవీంద్రకుమార్



**ప్రజాపక్షం/దేవరకొండ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గురువారం జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ ఎర్రవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ, తదితర రాజకీయ అంశాలపై మాట్లాడడం జరిగింది అని ఆయన తెలిపారు.

## మండల ప్రత్యేకాధికారిగా వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో డాక్టర్ జూలకంటి రంగారెడ్డి మండల ప్రత్యేకాధికారిగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిశర్మ ఆయనను ఘనంగా సన్మానించారు. కాగా వెంకట్‌రెడ్డి గతంలో సైతం మండల ప్రత్యేక అధికారిగా పనిచేశారు. కార్యక్రమంలో సిహెచ్.భరద్వాజ, ఫిరోజ్, కళావతి, క్రాంతి పాల్గొన్నారు.

## రామకృష్ణకు పరామర్శ



**ప్రజాపక్షం/డిండి:** మండలంలోని గోనబోయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణని గురువారం నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట మల్లయ్య, శ్రీను, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.